నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం
25 మార్చి
2024
పేజీలు 8

# అమరావతి
గుంటూరు, కృష్ణా


# జగనన్నతోనే భవిష్యత్తు



- జగనన్నను గెలిపించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- నగరంలో అభివృద్ధి కళ్లకు కనిపిస్తోంది
- ప్రతిపక్షాలు కళ్లుండీ చూడలేని గుడ్డివాళ్లు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో పేదల భవిష్యత్తు భద్రంగా ఉండాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. నగరంలోని దేవాపురం 2



## రంగుల కేళి...
# హోలీ!

# నేడు హోలీ పండుగ

■ సౌందర్య యుతంగా స్వాగతం ■ సహజ రంగులే ముద్దు

వసంత రుతు శోభకు వర్ణమయంగా, సౌందర్యయుతంగా స్వాగతం పలికే రంగుల పండుగ- హోలీ! వాసంత సౌకుమార్యాన్ని రంగుల హోయలతో, ఆనందార్ణవంగా ఈ పర్వం ప్రతిఫలింపజేస్తుంది. ప్రకృతిలో వ్యక్తమయ్యే నవచైతన్యానికి సంకేతంగా ఫాల్గుణ పౌర్ణమి నాడు రంగుల్ని చిలకరించుకుంటారని లింగపురాణం ప్రస్తావించింది. ఫాల్గుణ పౌర్ణమికి అటు ఇటుగా, ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి సంబంధితమైన వేడుకల్ని నిర్వహించుకునే సంప్రదాయం ఉంది. సామాజిక సమైక్యతను, సమష్టి భావనను ఈ పండుగ వ్యక్తీకరిస్తుంది. ఫాల్గుణ, చైత్రమాసాల సంధికాలంలో జరుపుకొనే ఈ పండుగ విశేషాలను భవిష్య, నారద పురాణాలతో పాటు గాథా సప్తశతి, మాళవికాగ్నిమిత్రం, నాగావళి వంటి గ్రంథాలు పేర్కొన్నాయి. వసంతోత్సవం, మధూత్సవం, మదనోత్సవం, కాముని పున్నమి, డోలోత్సవం, శ్రీకృష్ణగోపికా ప్రేమోత్సవంగా 'హోలీ'ని వ్యవహరిస్తారు.

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో




# 2025 నాటికి...
# క్షయను అంతమొందించటమే లక్ష్యం

- రాష్ట్రంలో ఏటా పది లక్షలకు పైగా పరీక్షల నిర్వహణ
- చికిత్స, న్యూట్రిషన్ అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేలా చర్యలు
- రాష్ట్ర టీబీ నివారణ అధికారి డా. టి.రమేష్

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 24, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో 2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలన్నదే లక్ష్యమని జాతీయ క్షయ నివారణ కార్యక్రమం (ఎన్టీఈపీ) కింద పటిష్ట కార్యాచరణతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంహెచ్ అండ్ ఎఫ్‌డబ్ల్యూ జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర టీబీ నివారణ అధికారి డా. టి.రమేష్ అన్నారు. ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా నగరంలోని ఓల్డ్ మిగతా 2లో

జనసేన రేసులో దూసుకుపోతున్న
# మాదివాడ



## దివిసీమ క్రైస్తవ సంఘాల్లో పట్టున్న నేత
## ప్రజా సేవలో యూత్ కృష్ణ ప్రయాణం ఆదర్శనీయం

అవనిగడ్డ మేజర్ న్యూస్: స్వామి వివేకానంద స్ఫూర్తితో సేవా రంగంలోకి అడుగుపెట్టిన యువ కెరటం మాదివాడ వెంకటకృష్ణ రామాంజనేయులు, చిన్న వయసులోనే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ప్రేరణ కలిగించిన యూత్ కృష్ణ అంటే దివిసీమలో తెలియని వారంటూ ఉండరు. కుల మతాలకు అతీతంగా పేద

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## రంగుల కేళి... హోలీ!

### - నేడు హోలీ పండుగ - సౌందర్య యుతంగా స్వాగతం

### - సహజ రంగులే ముద్దు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** హోలీతో ముడివడిన ప్రధాన గాథ– కామదహనం. తన తపస్సును భగ్నం చేసిన మన్మథుణ్ని, ఈశ్వరుడు తన మూడో కన్ను తెరిచి ఫాల్గుణ పౌర్ణమినాడే భస్మం చేశాడని శివమహా పురాణం పేర్కొంది. ఈ ఘట్టమే కుమారసంభవానికి, తారకాసుర సంహారానికి ప్రాతిపదిక! అగ్ని సైతం దహించలేని మహాశక్తిమంతు రాలైన హోలిక, హిరణ్యకశిపుడి సోదరి. హరి స్మరణ వీడని తన కుమారుడిని, ఆమె ఒడిలో కూర్చోబెట్టుకుని అగ్నిప్రవేశం చేయమని హిరణ్యకశిపుడు తన సోదరిని ఆదేశిస్తాడు. హరి భక్తుడైన ప్రహ్లాదుడి స్పర్శవల్ల హోలిక శక్తి పూర్తిగా క్షీణించి, ఆమె అగ్నికి ఆహుతి అవుతుంది. ప్రహ్లాదుడు అగ్ని కీలల నుంచి క్షేమంగా బయటకు వస్తాడు. అలా, హోలిక దగ్ధం అయినా ఫాల్గుణ పౌర్ణమినే, ప్రహ్లాద పౌర్ణమి అంటారు. కృతయుగంలో 'దుంధ' అనే రాక్షసి అంతానికి ప్రజలు ఆనందోత్సాహాలతో హోలీ జరుపుకొనే సంప్రదాయం ఏర్పడిందని 'చండీతంత్రం' వివరించింది. మధుర మీనాక్షి తపోదీక్షతో సుందరేశ్వర స్వామిని మెప్పించి ఫాల్గుణ పౌర్ణమినాడు వివాహమాడిందని చెబుతారు. అందుకే దక్షిణ భారతదేశం లోని ఆలయాల్లో కల్యాణవ్రతం పేరిట హోలీనాడు శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించి, హోలికా మిశ్రమాన్ని నివేదించి భక్తులకు ప్రసాదంగా ఇస్తారు. ఫాల్గుణ పౌర్ణమినుంచి చైత్ర పౌర్ణమివరకు నెలరోజులపాటు మామిడిపూత, వేపచిగుళ్లు, తేనె కలిపిన 'హోలికా మిశ్రమం' స్వీకరించడం వల్ల వేసవి తాపం తొలగుతుందని చరక సంహిత తెలియజెబుతోంది. హోలీనాడు జనావాస కూడళ్లలో పెద్ద జ్వాలను ఏర్పాటు చేసి, ఆ అగ్ని చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. అగ్ని ప్రసాదమైన భస్మాన్ని నుదుట ధరిస్తారు. ఈ భస్మాన్ని ధరించడం వల్ల సకల సానుకూల శక్తులు పెంపొంది, ప్రతికూల శక్తులు దూరమవుతాయని విశ్వాసం.

యమునాతీరం బృందావనంలో రాసక్రీడల్లో భాగంగా శ్రీకృష్ణుడు, గోపికలపై వసంతాన్ని చిలకరిస్తే– గోపికలు ప్రేమాతిశయంతో మురళీమనోహరుడిపై పన్నీరు, పుష్పాల్ని విరజిమ్మారని శ్రీమద్భాగవతం వసంతోత్సవ వైభవాన్ని వర్ణించింది. రాధాకృష్ణుల రసరమ్య భావనా వాహినికి సంకేతంగా హోలీపర్వం ఉత్తర భారతాన 'డోలాజాత్రా'గా వెల్లివిరుస్తుంది. ఫాల్గుణ శుద్ధ అష్టమినుంచి పౌర్ణమి వరకు ఉండే ఎనిమిది రోజుల్ని 'హోలాష్టకం' అంటారు. అష్టదిక్పాలకుల్ని, నవగ్రహాల్ని, దశమహా శక్తుల్ని ఈ ఎనిమిది రోజులపాటు నవధాన్యాలతో పూజించే ఆచారం ఉంది. హోలీనాడు దేవతలకు ఉద్వాసన పలికి, వారి మూర్తులపై పన్నీరు కలిపిన చందనాన్ని చిలకరించడమే హోలీ వేడుకగా వ్యాప్తి చెందిందని, విశ్వసిస్తారు. ప్రేమైక జీవన సౌందర్యాన్ని, సమైక్య భావనా మాధుర్యాన్ని ప్రమోదంగా ప్రకటించే పర్వం రంగులకేళి– హోలీ!

# జగనన్నతోనే భవిష్యత్తు

(మొదటిపేజీ తరువాయి)

5వ లైనులో బర్మా వెంకటరావు నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ విషయంలో పేద ప్రజలకు స్పష్టత ఉందని, ప్రతిపక్షాలు ఎన్ని కూటములు కట్టినా పేదలంతా జగనన్నను గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నా రని అన్నారు. ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయా, జగనన్నను ఎప్పుడు గెలిపించుకుందామా అని ఆత్రుతతో ఎదురు చూస్తున్నారని అన్నారు. జగనన్న చెప్పాడంటే చేస్తాడని ప్రజల్లో నమ్మకం బలీయంగా ఉందని, చంద్రబాబు హామీలను ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. విశ్వసనీయతకు మారుపేరైన జగన్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. రాష్ట్రంలో కుల, మత, పార్టీలకు అతీతంగా వైఎస్సార్ సీపీకి పాజిటివ్ ఓటు ఉందని, మేలో జరిగే ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ మరోసారి అఖండ విజయం సాధించి చరిత్ర సృష్టించనుందని రజిని అన్నారు.

**నగరంలో స్పష్టంగా కనిపిస్తున్న అభివృద్ధి జాడలు**

గుంటూరు నగరంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక చేసిన అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని, అన్ని ప్రధాన రహదారులు నిర్మాణం చేశామని, ఉద్యానవనాలను అభివృద్ధి చేశామని, గాంధీ పార్కును అత్యాధునికంగా తీర్చిదిద్దామని, శిల్పారామంను అభివృద్ధి చేసి ప్రారంభించామని అన్నారు.



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సాగుతోందని అన్నారు. ప్రతిపక్షాలు కళ్లుండీ చూడలేని గుడ్డివాళ్లలా మాట్లాడుతున్నారని, సంక్షేమం తప్ప అభివృద్ధి లేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నగర ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారని, వైఎస్సార్ సీపీకే ఓటు వేసి గెలిపించుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు సైనికుల్లా పనిచేసి వైసీపీని గెలిపించుకోవాలని, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. సమావేశాన్ని వైఎస్సార్ సీపీ నాయకుడు కణతం సాంబయ్య నిర్వహించారు. 33వ డివిజన్ గోపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 2025 నాటికి క్షయను అంతమొందించటమే లక్ష్యం




(మొదటిపేజీ తరువాయి)

జీజీహెచ్ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నర్సింగ్, ఫార్మా కళాశాలల విద్యార్థులు, ఎన్‌టీఈపీ భాగస్వామ్య పక్షాల ప్రతినిధులు తదితరులు ప్రత్యేకంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీబీ అధికారి డా. టి.రమేష్ మాట్లాడుతూ ప్రపంచ టీబీ కేసుల్లో దాదాపు 24 శాతం దేశంలో నమోదవుతున్నాయని.. మరణాలు కూడా ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాంటి టీబీని 2025 నాటికి పూర్తిగా అంతమొందించాలనే ఉద్దేశంతో జాతీయ క్షయ నివారణ కార్యక్రమం కింద వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. క్షయ కేసులను గుర్తించేందుకు రాష్ట్రంలో 720 ట్రూనాట్, 50 సీబీనాట్ సెంటర్ల ద్వారా ఏటా పది లక్షలకు పైగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ అనే కొత్త కార్యక్రమాన్ని ఈ ఏడాది చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటగా 12 జిల్లాల్లో నిర్వహించేందుకు సంబంధించి సర్వే జరుగుతోందన్నారు. టీబీ పెషెంట్లకు పోషకాహార భద్రత కల్పించేందుకు న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నామని.. ఇప్పటి వరకు 95 వేలకు పైగా ఇలాంటి కిట్లను అందించినట్లు తెలిపారు. క్షయ వ్యాధికి చికిత్స ఉంది కాబట్టి రోగ లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి.. సరైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డా. టి.రమేష్ పిలుపునిచ్చారు.

**స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం భేష్**

**జిల్లా క్షయ నివారణ అధికారి డా. జె.ఉషారాణి**

ఎన్‌టీఆర్ జిల్లాలో క్షయ కేసులను గుర్తించేందుకు పెద్ద ఎత్తున పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డా. జె.ఉషారాణి అన్నారు. టీబీ రోగులకు పోషకాహార మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిక్షయ్ మిత్రలను గుర్తించి టీబీ రోగులకు ఉచితంగా న్యూట్రిషన్ కిట్లు అందించేందుకు ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రివెంటివ్ థెరపీకి ప్రత్యేక ప్రణాళికలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. 2025 నాటికి క్షయ నిర్మూలన లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వామ్యం అందిస్తున్నట్లు డా. ఉషారాణి తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంవో డా. శోభారాణి, వాసవ్య మహిళా మండలి సెక్రటరీ డా. జి.రష్మి, డీటీసీ మెడికల్ ఆఫీసర్ డా. జి.గుణశ్రీ, డీఎంహెచ్‌వో, ఎన్‌టీఈపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్, విజయవాడలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కొంత మంది టీబీ రోగులకు పోషకాహారం అందజేయడం జరిగింది. క్షయ నివారణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుంచి డాక్టర్ ప్రమోద్ చలసాని, ప్రముఖ ఊపిరితిత్తుల డాక్టర్ డా. రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన రేసులో దూసుకుపోతున్న మాదివాడ

(మొదటిపేజీ తరువాయి)

వర్గాల ఆదరణే ధ్యేయంగా సేవారంగం వైపు నడుస్తూ యువతను కూడా పెద్ద ఎత్తున సేవా మార్గాల వైపు నడిపించిన వ్యక్తి మాదివాడ, అసలు ఎవరు ఈ యూత్ కృష్ణ వేకనూరు గ్రామంలో మాదివాడ సత్యనారాయణ, సంపూర్ణమ్మ దంపతులకు ఏడుగురు ఆడపిల్లల తరువాత 8వ సంతానంగా జన్మించారు చదువుకునే రోజుల్లోనే సేవారంగం వైపు నడుస్తూ శాంతి యుత వాతావరణానికి కృషి చేశారు. మాదివాడ చిన్నతనంలో జరిగిన రాష్ట్రాన్ని కుదిపేసిన వేకనూరు ఐదు హత్యల ఘటన నాందిగా చెప్పుకోవచ్చు. వేకనూరు గ్రామంలో కక్షలు కార్పణ్యాల తో పరస్పర హత్యలు దాడులతో గ్రామం అట్టుడుకుతున్న పరిస్థితుల్లో జరిగిన ఐదు హత్యల ఘటనలో మాదివాడ వెంకటకృష్ణ అక్క భర్త ఒకరు చనిపోవడం అతి చిన్న వయసులోనే దాన్ని కళ్లారా చూసి, కుటుంబ సభ్యులను కోల్పోయి కూడా గ్రామాన్ని ఫ్యాక్షనిజం నుంచి శాంతియుత వాతావరణం వైపు నడిపించాలని గొప్ప ఆలోచనతో అప్పటి సర్పంచ్ గరికపాటి శ్రీనివాసరావు, పాత్రికేయ మిత్రుల సూచనల మేరకు స్వామి వివేకానంద యువజన సంఘం ఏర్పాటు చేసారు. పార్టీలకు ముఠాలకు అతీతంగా గ్రామంలోని యువతను సేవా మార్గాల వైపు నడిపిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామంలో శాంతిని నెలకొల్పేందుకు కృషి చేశారు.వ్యాపారల నిమిత్తం హైదరాబాదు విజయవాడ ప్రాంతాల్లో వ్యాపార రంగాన్ని అభివృద్ధి చేసుకుంటూ పుట్టి పెరిగిన గ్రామాన్ని నియోజకవర్గంలో సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సమస్యల్లో ఉన్నవారికి తనవంతుగా ఆర్థిక సహకారాన్ని అందిస్తూ శాంతి సన్మార్గంలో నడవడానికి క్రైస్తవ మతానికి ఆకర్షితుడై క్రిస్టియన్ గా దివిసీమలో అనేక క్రైస్తవ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పేరు గడించారు, చిన్నతనం నుండే కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేసిన మాదివాడ అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ముఖ్య నేతగా కొనసాగారు అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా



పనిచేస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయాలకు ఆకర్షితుడై జనసేనలో చేరారు. మొదటి నుండి సేవా కార్యక్రమాల్లో చురుకుగా ఉండే వెంకటకృష్ణ జనసేన పార్టీలో చేరిన అనంతరం పెద్ద ఎత్తున మెడికల్ క్యాంపు పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ 2024 ఎన్నికల బరిలో అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి రేసులో ముందు వరుసలో ఉండడం గమనార్హం.

**అవనిగడ్డ జనసేన టికెట్ కేటాయిస్తే మాదివాడకు కలిసి వచ్చే అంశాలు**

చిన్నతనం నుండే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా ఉండే వెంకటకృష్ణ క్రైస్తవ వర్గాలకు చేసిన కృషి, కరోనా మహమ్మారి విలయంలో ప్రజలకు అండగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వ హించిన గుర్తింపు, నియోజకవర్గంలో పెద్ద స్థాయిలో మెడికల్ క్యాంపులు నిర్వహిం చడం, వివిధ ప్రమాదాల సమయంలో బాధితులకు ఆర్థిక సహాకారాలు అందిస్తూ అండగా నిలవడం మాదివాడ వెంకటకృష్ణకు రాజకీయంగా కలిసి వచ్చే గొప్ప అవకాశాలుగా ప్రజలు చర్చించుకుంటున్నారు.



# వసతి గృహాలకు మరమత్తులు జరిగేనా..?









## చిన్నారుల ప్రాణాలకు భద్రత ఏదీ...?

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వసతి గృహాల్లో ఉండి విద్యను అభ్యసించే చిన్నారుల ప్రాణాలకు నేడు రక్షణ కరువైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య కు పెద్ద పీట వేస్తున్నాం అంటూ చెప్పే మాటలు నీటి మీద రాతలుగానే మిగిలాయి. ఆచరణలో మాత్రం మచ్చుకైనా కనిపించడం లేదు అని చెప్పడానికి ఈ వసతి గృహమే నిలువెత్తు సాక్ష్యం. 30.01.1988లో ప్రారంభం అయిన వసతి గృహం ముచ్చటిగా 35 సంవత్సరాలు కూడా గడవకముందే శిధిలావ్యవస్థకు చేరుకోవడంతో ఏ సమయంలో ఏమి జరుగుతందో అని బిక్కు బిక్కుమంటూ విద్యార్థులు జీవనం కొనసాగించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. స్లాబు పూర్తిగా పెచ్చులు ఊడిపోయి పడుతూ ఉండటంతో ఏ క్షణం ఎవరి మీద పడుతుందో కూడా తెలియని పరిస్థితి. టాయిలెట్స్ సైతం కూలేందుకు సిద్దంగా ఉన్నాయి. ప్రభుత్వం దృష్టికి ఎన్ని సార్లు తీసుకువెళ్ళినప్పటికి నిధులు కేటాయించడం కానీ, భవనాలకు మరమత్తులు చేయడం కానీ జరగలేదు. రానున్న విద్యా సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి చేసి చిన్నారుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వి ప్రీపెయిడ్ కస్టమర్ల కోసం ఐపిఎల్ ఆఫర్లు

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రముఖ టెలికాం ఆపరేటర్ వి, ఈ ఐపిఎల్ సీజన్‌లో క్రికెట్ వీక్షణ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఉత్తేజకరమైన కొత్త ప్రత్యేక తగ్గింపు ఆఫర్‌లు, అదనపు, బోనస్ డేటా ప్యాకేజీలను ప్రకటించింది. వి యొక్క ప్రీపెయిడ్ కస్టమర్‌లు ఇప్పుడు విభిన్న ధరల శ్రేణిలో డిస్కౌంట్‌లు, డేటా ఆఫర్‌లను పొందవచ్చు. మ్యాచ్‌లను లైవ్ స్ట్రీమింగ్ చేసినా, హైలైట్‌లను తెలుసుకోవాలన్నా లేదా తాజా స్కోర్‌లతో అప్‌డేట్ కావాలన్నా, వి ప్రతి ప్రాధాన్యతకు అనుగుణంగా ఎంపికలను కలిగి ఉంది. ప్రతి ఒక్కరి అవసరానికి తగినట్లుగా ప్యాక్ ఉందని నిర్ధారిస్తుంది. వినియోగదారులు డేటా పరిమితుల గురించి చింతించకుండా వారి క్రికెట్ వీక్షణ అనుభవాన్ని పెంచుకోవడానికి వీలు కల్పిస్తుంది.

## గ్రంథాలయంలో రామాయణ పుస్తక పఠనం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో చదువుటం మాకు ఇష్టం కార్యక్రమంలో భాగంగా ఆదివారం విద్యార్థులతో రామాయణ పుస్తకం చదివించారు. ఈ గ్రంథాలయాధికారి కే రమాదేవి విద్యార్థులకు సకల గులాబి రాముడు శ్రీరామచంద్రమూర్తి ధర్మానికి నిలువెత్తు ప్రతి రూపం అని సర్వమానవాళికి ఆయన ఆదర్శమూర్తి అని, మహాసాధ్వి సీతమ్మ తల్లి నిష్కలంక స్త్రీ జాతికే ఆదర్శం అని సోదర ప్రేమతో అన్నా వదినలను నాశ్రయించి సేవించిన లక్ష్మణ భరత శ్రుఘ్నులు చరితార్థులు అని అంజనిపుత్రులు ఆంజనేయులు వారు మహాబలశాలి అని ఆయన పరా క్రమాలు అందరికీ ఆదర్శం అని విద్యార్థులు తప్పక రామాయణం తెలుసు కోవాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సీనియర్ లాక్రోస్ పోటీలకు గన్నవరం క్రీడాకారుడు హరి ఎంపిక



**గన్నవరం, మార్చి24, మేజర్ న్యూస్ :** ఈ నెల29 నుండి 31 వరకు ఆగ్రాలో జరుగనున్న జాతీయ స్థాయి సీనియర్ లాక్రోస్ పోటీలకు గన్నవరం కు చెందిన వల్లూరు హరి కుమార్ ఎంపికైనారు. ఇటీవలి సింగరాయకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి లాక్రోజ్ పోటీలకు ఉమ్మడి కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన హరి కుమార్ అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించి పసిడి పతకం కైవసం చేసుకున్నారు. ప్రతిభ కనబరిచిన హరి ని సెలక్షన్ కమిటీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసింది. హరి కుమార్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనందుకు ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి ధనియాల నాగరాజు ఆదివారం అభినందించారు. ఆగ్రా లో ఉత్తమ క్రీడా ప్రతిభ కనబరచి పతకంతో హరి రాష్ట్రానికి తిరిగి రావాలని నాగరాజు కోరారు.



## ది కృష్ణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం మెడికల్ షాప్ యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, కస్టమర్లతో సత్సంబంధాలు కలిగి వ్యాపారాలు కొనసాగించాలని రిటైర్డ్ ఆంధ్రప్రదేశ్ డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ పరుచూరి రాంబాబు అన్నారు. ఆదివారం మచిలీపట్నంలోని వేమూరి వెంకట సుబ్బయ్య కళ్యాణమండపంలో ది కృష్ణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక, జనరల్ బాడీ మీటింగ్ సమావేశానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఆంధ్రప్రదేశ్ డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ పరుచూరి రాంబాబు పాల్గొని కృష్ణా జిల్లాలోని మెడికల్ షాప్ యజమానులకు పలు సలహాలు సూచనలు అందించి నూతన కమిటీకి ఎంపిక పత్రాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. జిల్లాల పునర్విభజన అనంతరం నూతనంగా ఏర్పడిన ది కృష్ణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా మచిలీపట్నానికి చెందిన బి.నారాయణ భట్టు, జనరల్ సెక్రెటరీగా గుడివాడకు చెందిన పెరుమాళ్ళ వెంకటేశ్వరరావు (గుప్తా), ట్రెజరర్ గా మచిలీపట్నానికి చెందిన తోట శ్రీనివాసరావు వీరితోపాటు వైస్ ప్రెసిడెంట్ లను, జాయింట్ సెక్రెటరీలను, ఆర్గనైజింగ్ సెక్రటరీలను, ఈసీ నెంబర్స్ ను సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూతన ఏర్పడిన కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆంధ్రప్రదేశ్ డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ సురేష్ బాబు, కృష్ణాజిల్లాలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అన్ని మండలాల సభ్యులు పాల్గొన్నారు.

## జే యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా



**కంచికచర్ల మార్చి 24 మేజర్ న్యూస్ :** పెండ్యాల గ్రామంలో జే యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా లతోపాటు మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. పెండ్యాల గ్రామానికి చెందిన పలువురు ముస్లింలు ఉద్యోగాలు, వ్యాపారాల నిమిత్తం హైదరాబాద్ తదితర పట్టణాల్లో స్థిరపడ్డారు. వారు ఎంత దూర ప్రాంతాల్లో ఉన్నప్పటికి రంజాన్ పండుగకు మాత్రం స్వగ్రామైన పెండ్యాల గ్రామంకు రావడం ఆనవాయితీ. ఉద్యోగాలు వ్యాపారాల నిమిత్తం పట్టణాలలో స్థిరపడిన వారిలో కొందరు జే యం ఫౌండేషన్ గా ఏర్పడి పెండ్యాల గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయడం కొంతకాలంగా కొనసాగుతోంది. గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి మందులు పంపిణీ చేయడం, విపత్కర పరిస్థితులలో ఆదుకోవడం, పండుగ సందర్భాల్లో ప్రజలకు తోఫా లు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు జే యం ఫౌండేషన్ నిర్వహిస్తోంది. తాజాగా ఆదివారం జే ఎం ఫౌండేషన్, స్థానిక మత పెద్దల ద్వారా 350 మందికి రంజాన్ తోఫా అందించడంతోపాటు 150 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రానున్న కాలంలో తమ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు జె యం ఫౌండేషన్, జెయం యూత్ నాయకులు తెలిపారు.

# కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న మాజీ కౌన్సిలర్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం 34వ డివిజన్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి రెండుసార్లు కౌన్సిలర్గా ఎన్నికైన వడ్లమూడి పార్వతీశం నేడు వైసీపీ పార్టీని వీడి సుమారు 30 కుటుంబాలు తెదేపాలో చేరాయి. మచిలీపట్నం మున్సిపల్ హైస్కూల్ ప్రక్కన ఘనంగా తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ వడ్లమూడి పార్వతీశం, దత్తు, విన్నకోట శివ,విగ్నేష్, విన్నకోట సతీష్, గుణ్ణం అర్జునరావు, భీమేశ్వరరావు, శ్రీను,పత్తిపాటి రాఘవరావు,మరియు 30 కుటుంబాలు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ నిరంతర ప్రజా సేవకుడు వడ్లమూడి పార్వతీశం ఆయన తెలుగుదేశం పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మచిలీపట్నంలో 20 సంవత్సరాల క్రితమే ఇంటింటికి సర్వీసు నిచ్చిన వ్యక్తి వడ్లమూడి పార్వతీశం పార్టీలో చేరడం బందరుకు మంచి రోజులు వస్తున్నాయని శుభ సూచకం అన్నారు. మాజీ కౌన్సిలర్ వడ్లమూడి పార్వతీశం మాట్లాడుతూ 2000 సంవత్సరంలో నడకుదుటి నరసింహారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరా అప్పుడు సుమారు కోటి రూపాయల వరకు నా వార్డు అభివృద్ధి కోసం ఇచ్చారు. 10 సంవత్సరాలకు కనీసం ఉన్నానో లేదో అని స్పందించిన వ్యక్తి పేర్ని నాని. నా వార్డు సమస్యల కోసం ఆయన దగ్గరకు వెళ్తే మొహం చాటేసుకొని తిరిగిన వ్యక్తి పేర్ని నాని అని అన్నారు. పదవిలో ఉన్న లేకపోయినా అందర్నీ ఆప్యాయంగా పలకరించే గొప్ప గుణం కొల్లు రవీంద్ర కి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గోపీచంద్,పంచపర్వాల కాశీ విశ్వనాథం కార్పోరేటర్ రాళ్ల కొట్టు రాము, నారగని కృష్ణ రొండి కృష్ణ, నాలి మాధవ,గనిపిశెట్టి గోపాల్ ఇలియాస్, పిప్పళ్ళ వెంకన్న తిరుమని నారాయణ వాలిశెట్టి మల్లి, మాదివాడ రాము, అల్తాఫ్, అజీమ్, అమీర్, సలీం, పుప్పాల ప్రసాద్, గణేష్, భాజాని, ఆరిఫ్, ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా అద్దంకి నాంచారమ్మ జాతర



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కోడూరు మండలం విశ్వనాథపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఆదివారం కనులు పండగ ప్రారంభమైంది. చుట్టుపక్కల కృష్ణ, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల నుంచి వేల సంఖ్యలో భక్తులు విచ్చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తుల కోర్కెలు తీర్చే మహిమగల తల్లిగా పేరొందిన అమ్మవారి జాతరకు భక్తులు ఎడ్ల బండి గుడారాలు



కట్టుకొని దర్శనానికి రావడం విశేషం, కృష్ణా నదిలో స్నానం ఆచరించి అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితి, సుదూర ప్రాంతాల నుంచి ఇచ్చేసే భక్తుల కోసం ఆలయ అధికారులు దర్శన ఏర్పాట్లు చేయగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

## పోలీసుల వ్యవహార శైలి మారాలి





**నందిగామ, మార్చి 24, మేజర్ న్యూస్:** జుజ్జూరు గ్రామంలోనాగుల్ భాషా సివిజిల్ యాప్‌లో గ్రామంలో వైకాపా రంగులు ఉన్నాయని ఫిర్యాదు తో అతన్ని వైకాపా నాయకులు దాడి చేయటంతో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాషాను మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ వైకాపా నాయకుల రౌడీయిజం పిచ్చి పరాకాష్టకు రోజులు దగ్గర పడ్డాయని ఉన్న సమస్యపై ఫిర్యాదు చేస్తే దాడి చేయటాన్ని ఖండిస్తున్నామని పోలీసులు వైకాపా కార్యకర్తల ప్రవర్తిస్తున్నారని బెయిల్ బుల్ సెక్షన్‌ను నమోదు చేశారని, పోలీసుల వ్యవహార శైలి మారాలని, వైకాపాకు త్వరలో ప్రజలు చరణ గీతం పాడుతారని దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్ విడుదల చేస్తామని సౌమ్య తెలిపారు.

## ఘనంగా మట్టలాదివారపు ఆరాధన



**కృత్తివెన్ను మార్చి 24 మేజర్ న్యూస్ :** క్రైస్తవ సోదరులు మట్టలాదివారపు ఆరాధనను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఉదయం నుంచి దేవాలయాలను ఈత, కొబ్బరి మట్టలతో పాటు పూలతో అందంగా అలంకరించారు. కొమళ్ళపూడి ప్యారిష్ పాస్టర్ రెవరెండ్ ఎం స్వర్గన్ కుమార్ ఆధ్వర్యంలో సీతనపల్లి, కొమళ్ళపూడి, మునిపెడ, గరిసిపూడి తదితర గ్రామాలలో మట్టల ఆదివార పు వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోసన్నా జయము సర్వోన్నతునికే మహిమ అంటూ పురవీధులలో జయ నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గన్ కుమార్ మాట్లాడుతూ దేవుని కుమారుడు దీనుడై తగ్గించుకుని జీవించిన విధంగా సమస్త మానవాళి తమ అనుదిన జీవితంలో తగ్గించుకుని జీవిస్తూ ఎదుటివారిని ప్రేమిస్తూ జీవనం సాగించాలని బోధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ పెద్దలు ఈదా జార్జి, యోబురాజు, గాబ్రియేల్,మార్కు రాజు, కాంతారావు, గూట్ల తంబి,దీన రాజు, యాకోబు కౌన్సిల్ నెంబర్ దేవమణి, సిహెచ్ మరియమ్మ, సంఘస్తులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మట్టల ఆదివారపు ర్యాలీలో ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఏసుక్రీస్తు జయోత్సాహంతో యెరుషలేములో ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకుని క్రైస్తవ ప్రజలు పామ్ సండే (మట్టల ఆదివారపు) ర్యాలీలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బైబిల్ ప్రకారం ఏసుక్రీస్తును సిలువ వేసే ముందు వారంలో వచ్చే ఆదివారాన్ని మట్టల ఆదివారంగా భావించి ఆనంద ఉత్సవాలతో ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ ప్రజలు జరుపుకుంటారు. అలనాడు సిలువ మరణము పొందెందుకు గాను తనను తాను తగ్గించుకొని ఏసుక్రీస్తు సాత్వికుడుగా గాడిదపై ఎక్కి యెరుషలేమునకు ప్రవేశించగా యెరుషలేము ప్రజలు దుస్తులు, చెట్ల కొమ్మలు నేలపై పరిచి ఏసుక్రీస్తుకు ఘనంగా స్వాగతం పలికిన సందర్భాన్ని గుర్తుచేసుకొని ఈ మట్టల ఆదివారపు కార్యక్రమాలను ప్రతి ఏడాది జరుపుకుంటూ వస్తారు. దానిలో భాగంగానే కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు బాబు) వివిధ పువులతో అందంగా అలంకరించిన ఈత మట్టను చేతబూని భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సంఘ కాపరులు, పెద్దలు, యువజనులు, చిన్నారులు ఈత మట్టలను పూలతో అలంకరించి పురవీధులలో ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా యువ నాయకుడు మచిలీపట్నం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు బాబు) మాట్లాడుతూ ఏసుక్రీస్తు పునరుత్థాన పండుగను(ఈస్టర్) పురస్కరించుకుని ఆయన అనుభవించిన శ్రమదినాలకు గుర్తుగా 40 రోజులపాటు క్రైస్తవులంతా ఉపవాసంలోను, దానధర్మంలోను పాల్గొంటారని, యేసుక్రీస్తు యెరుషలేములోకి ప్రవేశించిన రోజున మట్టలను అలంకరించి ఆయనకు స్వాగతం పలికే నేపథ్యంలో మట్టల ఆదివారం నిర్వహిస్తారని ఏసు క్రీస్తు ప్రభువు వారు తన సిలువ మరణాన్ని అనుభవించేందుకు దీనునిగా యెరుషలేము జయప్రవేశము దినమును పురస్కరించుకొని క్రైస్తవ ప్రజలు మట్టల ఆదివారముగా జరుపుకుంటారని తెలిపారు. ప్రభువు పేరట వచ్చు వాడు స్తుతించబడును గాక, దావీదు కుమారునికి జయము అంటూ వారు నినాదాలు ఇచ్చారని అన్నారు. విశ్వమానవాళికి యేసు క్రీస్తు పంచిన కరుణ, శాంతి, ప్రేమ, క్షమాగుణం, త్యాగం ఈనాటికి అనుసరణీయమని పేర్ని కృష్ణమూర్తి (కిట్టుబాబు) అన్నారు. అనంతరం ఆయన ప్రజలతో చేరి మట్టల ఆదివారం ఆరాధన కార్యక్రమాలు, ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో అన్నీ చర్చిల సంఘపెద్దలు, మచిలీపట్నం వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్పొరేటర్లు, ఇన్చార్జులు, కార్యకర్తలు, అభిమానులు, చర్చి పాస్టర్లు సంఘ నాయకులు, యువత, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలందరి ఆశీస్సులతో మరోసారి వైసీపీ జెండా ఎగరవేస్తాం





**నందిగామ, మార్చి 24, మేజర్ న్యూస్:**దేవుడి దయ ప్రజలందరి ఆశీస్సులతో నందిగామలో మరోసారి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం అని డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అన్నారు.నందిగామ పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం.. రామన్నపేట గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద ఆశీర్వచనాలు అందజేసి.. విజయ కంకణాలు కట్టి.. స్వామివారి శేష వస్త్రంతో ఆలయ పండితులు సత్కరించారు.అనంతరం రామన్నపేట గ్రామంలోని చర్చి మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు, సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు కూడా.. భగవంతుడిపై నమ్మకంతో ఇదే ఆలయాలలో.. పూజా కార్యక్రమంలో నిర్వహించి ప్రచార పర్వాన్ని ప్రారంభించాం.. ఆనవాయితీ ప్రకారం మళ్లీ ఇవే దేవాలయాల్లో పూజలు నిర్వహించి.. ప్రజల ముందుకు వెళ్లబోతున్నాం అన్నారు. నందిగామ ప్రజలు 2019 లో మాకు ఇచ్చిన అవకాశంతో 5 ఏళ్ళలో అభివృద్ధి చేసి చూపించాం.. గత 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ నందిగామను పాలించి వాళ్లు దోచుకున్నారు తప్ప.. పట్టణానికి, నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదు.. మా ఐదేళ్ల పాలనలో ఎంతో ప్రగతిని సాధించి.. నందిగామ పట్టణ రూపు రేఖలు మార్చాం అన్నారు.మా ఐదేళ్ల పాలనలో ఏ గ్రామానికి వెళ్లి చూసిన అభివృద్ధి కనబడుతుంది.. అత్యద్భుతంగా రూపుదిద్దుకున్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రతి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆసుపత్రి, అంగన్వాడి కేంద్రం, అభివృద్ధి చేసిన ఆలయాలు, ఇంటింటికి తాగునీటి కుళాయి పైపులైన్ల పనులు కనబడతాయి. రానున్న ఐదేళ్లలో మరింత అభివృద్ధి చేయడానికి ప్రజాభిప్రాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నాం అన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా చెట్ల నరికివేత





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రహదారుల వెంబడి ఉన్న మహావృక్షాలను సైతం స్వేచ్ఛగా తొలగించేస్తున్నారు. మొక్కలు నాటి పెంచి పోషించండి అంటూ ఉపన్యాసాలు ఇచ్చే ప్రజా ప్రతినిధుల మాటలకు విలువ లేకుండా పలు శాఖల అధికారులు నీరుగారుస్తున్నారు. గత వారం అవనిగడ్డ–విజయవాడ కరకట్ట రహదారిలోని వృక్షాలను ఇష్టం వచ్చిన రీతిలో నరికి తొలగించే కార్యక్రమం చేపట్టారు. కరకట్ట రక్షణ కోరుతూ సుమారు 12 సంవత్సరాల క్రితం మొక్కలను నాటగా అవి నేడు వృక్షాలుగా మారి కరకట్టపై ప్రయాణం చేసే వారికి చల్లగాలిని ఇస్తూ సేదతీరేందుకు అనువుగా ఉన్నాయి. రానున్న మూడు నెలల పాటు మండు వేసవిని తలపిస్తూ నిప్పుల కొలిమిలా సూర్య భగవానుడు భగ భగలాడుతూ ఉండే సమయంలో వృక్షాలను తొలగించడంతో పెద్ద ఎత్తున వృక్ష ప్రేమికులు ఆందోళనకు సిద్ధం కాగా, అధికారుల కనుసన్నల్లోనే నరికిన వృక్షాలను తరలించడం జరిగింది. ఇదే కోవలో అవనిగడ్డ– నాగాయలంక కరకట్ట వెంబడి ఉన్న చెట్లను గత నాలుగు రోజులుగా తొలగించి ఎగుమతులు చేస్తున్నారు. దీనిపై అధికారులకు స్థానిక ప్రజలు తెలియచేసినప్పటికి విషమంత కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు మచ్చుకైనా కనిపించడం లేదు. ఇప్పటి వరకూ మట్టి, ఇసుక, బుసుక దోపిడి చేసిన అక్రమదారులు నేడు చెట్లను నరికి ఎగుమతులు చేసేందుకు పూనుకున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. పెద్ద స్థాయిలో చెట్ల దోపిడీ జరుగుతున్న అక్రమాన్ని అరికట్టేందుకు అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. గత సంవత్సరం ఆగష్టు 19 వ తేదిన అవనిగడ్డ పంచాయితీ పార్కులో గల విలువైన చెట్లను నరికి రాత్రి సమయాల్లో తరలించుకుపోగా తెల్లవారుజామున తరలించే సమయంలో కొంత మంది విలేకరులు వెళ్ళి ఫోటో తీయడంతో అప్పటికే లోడ్ చేసిన వృక్ష సామగ్రిని తరలించుకుపోగా మిగిలిన ముడి సరుకు అక్కడే వదిలివేయడంతో మిగిలినది నేటికి అలానే దర్శనం ఇస్తుంది. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి వృక్షాలు తొలగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అవనిగడ్డ ప్రజానీకం కోరుతున్నారు.

# ప్రపంచానికే శాంతిదూత ఏసుక్రీస్తు

**ఆయన బోధనలు అందరికీ ఆదర్శనీయం**

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని**

**మట్టల ఆదివారం సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఏసుక్రీస్తు ప్రపంచానికే శాంతిదూత అని, ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు సందేశాలను అర్ధం చేసుకుని, వాటిని ఆచరణలో అన్వయించుకుని తమ జీవన విధానంగా మార్చుకోగలిగితే ప్రపంచమంతా శాంతిమయం అవుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. మట్టల ఆదివారం సందర్భంగా ఆమె నగరంలోని పలు చర్చిలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరి పాపాల పరిహారానికి తాను రక్తం చిందించిన మహోన్నతుడు ఏసు ప్రభువు అని కొనియాడారు. ఏసుక్రీస్తును విశ్వసించే ప్రతి వ్యక్తి ఆయన బోధనలను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకుని, జీవితంలో ఆచరించి చూపాల్సిన అవసరం ఉందన్నారు.

హృదయ శుద్ధి కలిగి, మారు మనసు పొందినపుడే క్రీస్తు ఆలోచనలు అమలైనట్లు అని వెల్లడించారు. ప్రతి మనిషి తోటి వారి పట్ల ప్రేమ, జాలి, దయ, కరుణ కలిగి ఉండాలన్నారు. ఇజ్రాయిల్‌లో పుట్టిన ఏసుక్రీస్తు బోధనలు మానవత్వాన్ని ప్రబోధించాయి కనుకే ఈరోజు ప్రపంచంలో అమెరికా, ఇంగ్లండ్ వంటి అనేక దేశాల్లో క్రైస్తవ్యం ఆదరణ చూరగొందన్నారు. మదర్ థెరిస్సా వంటి త్యాగమూర్తులెందరో తమ జీవితాలను త్యాగం చేసి ఈ ప్రపంచానికి అమూల్యమైన సేవలందించారని అన్నారు. వివిధ క్రైస్తవ సంస్థలు మన దేశంలో ఎన్నో విద్యా, వైద్య సంస్థలు నెలకొల్పి శతాబ్దాల కాలంగా ప్రజల సేవలో పునీతులవుతున్నాయన్నారు. తొలుత మంత్రి రజిని నగరంలోని హిందూ కాలేజీ సెంటర్‌లో ఉన్న వెస్ట్ ప్యారిస్ చర్చి, సీఎస్ఐ చర్చి, కన్నావారితోటలోని బైబిల్ మిషను, తెలుగు బాప్టిస్టు చర్చి, ఏటీ అగ్రహారం నాలుగో లైనులోని చర్చిలను సందర్శించారు. ప్రభువు సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల ఫాదర్లు, పాస్టర్లు, పెద్ద సంఖ్యలో క్రీస్తు విశ్వాసులు మంత్రిని ఆశీర్వదించారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ‘యువతలో నేటి రాజకీయమంటే నెగిటివ్ అభిప్రాయాలు ఉన్నాయి. ఆ అభిప్రాయాలను పటాపంచలు చేస్తూ యువత రాజకీయాల్లోకి రావాలి.’ అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయంలో ఆదివారం జరిగిన జిల్లా తెలుగు యువత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెమ్మసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎంపీగా గెలిచి సైరన్ సౌండ్ వచ్చే వాహనాల్లో ప్రయాణించడానికి రాలేదని, తన వంతు సాయంగా యువతకు, ఇతరులకు తోడ్పాటును అందించేందుకు వచ్చామని చెప్పారు. యువత నిరుత్సాహపడకుండా సాంకేతికతతో పోటీపడుతూ ముందుకు సాగాలన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తాను కలిసి రాబోయే పదేళ్లకు ఉపయోగపడేలా ప్రజలకు, యువతకు ఉపయోగపడేలా పలు ప్రణాళికలు రచిస్తున్నామని, యువత సహకరిస్తే మరెన్నో అద్భుతాలు సృష్టించగలమని ఆయన తెలిపారు. రాజధాని పరిధిలో మూడు యూనివర్సిటీలు తెచ్చిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు. అయితే మరో 40 యూనివర్సిటీలు రాజధానికి రావడానికి సిద్ధంగా ఉండగా, జగన్ రద్దు చేయడంతో ఆగిపోయిన విషయం చాలామందికి తెలియదని వివరించారు. అలాగే జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రాయపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ఎంతోమంది యువతను ఇబ్బందులు పెట్టారని, అయినా తెలుగు యువత ఎక్కడా వెనక డుగు వేయలేదని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి, గుంటూరు పశ్చిమ టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్రబాబు(నాని), తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబు మాటపై నమ్మకం ఉంది**

**ఉండవల్లిలో బాబును కలిసిన తర్వాత డా. పెమ్మసాని, దేగల ప్రభాకర్**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మాట ఇస్తే ఆరునూరైనా నెరవేరుస్తానని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో బాబుని డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ ఆదివారం కలిశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి ప్రభాకర్ టీడీపీ టిక్కెట్ ఆశించిన సంగతి తెలిసిందే. అయితే టీడీపీ అధిష్టానం పిడుగురాళ్ల మాధవిని అభ్యర్థిగా ఇటీవలే ప్రకటించింది. దీంతో ప్రభాకర్ అసంతృప్తికి లోనయ్యారు. కాగా స్థానిక సమస్యను బాబు దృష్టికి పెమ్మసాని తీసుకెళ్లగా, ప్రభాకర్ కు కలవాల్సిందిగా బాబు కబురు అందడంతో, కలిశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ చాలా ప్రాంతాల్లో సామాజిక సమీకరణాల దృష్ట్యా సీట్లు కేటాయించామని, ఒక్క గుంటూరు పార్లమెంట్ లోనే ఇవ్వలేకపోయామని తెలిపారు. అయితే ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రభాకర్ కు సముచిత స్థానం కల్పిస్తామని బాబు భరోసానిచ్చారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ గుంటూరులో బరిలో నిలబడ్డ అభ్యర్థుల విజయానికి పరిధికి మించి పని చేసి, గెలిపించుకుంటామని ప్రభాకర్ స్పష్టం చేశారు.

# గల్లా పోరాటం స్ఫూర్తిగా నిలవాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ‘రాజధానిగా అమరావతి ఉండాలని కోరుతూ గల్లా జయదేవ్ చేసిన పోరాటం మరువలేనిది, రాజధాని రైతుల పక్షాన ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ స్ఫూర్తిగా నిలుస్తుంది.’ అని గుంటూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. గుంటూరులోని స్థానిక పార్లమెంటరీ కార్యాలయంలో గల్లా జయదేవ్ 58వ పుట్టినరోజు వేడుకలు పెమ్మసాని ఆధ్వర్యంలో ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబించిన అరాచక పాలనతో జయదేవ్ లాంటి ఎంతోమంది పారిశ్రామికవేత్తలు, నాయకులు ఇబ్బందుల పాలు అయ్యారని అన్నారు. అయితే జయదేవ్ స్ఫూర్తి, పోరాట పటిమ మాత్రం గుంటూరుని ఇంకా వీడలేదని, ఈ జగన్ ప్రభుత్వానికి మరో 50 రోజుల్లో ప్రజలు గుణపాఠం నేర్పడం తథ్యమని అన్నారు. అనంతరం టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు తిరువేది హరికృష్ణ ఫోరం నేతృత్వంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరగా పెమ్మసాని కేక్ కట్ చేసి, అందరికీ తినిపించారు. వేడుకల్లో టిడిపి రాష్ట్ర, జిల్లా, నగర యువ, నాయకులు పాల్గొన్నారు.

## తుళ్లూరులో క్రైస్తవ సోదరుల ప్రత్యేక పూజలు



**తుళ్లూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తుళ్ళూరులో క్రైస్తవ సోదరులు పవిత్ర ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మ్రాని కొమ్మలు చేతబూని క్రీస్తును స్తుతిస్తూ గ్రామ పురవీధుల్లో ర్యాలీ చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. యూదుల రాజుకు జేజేలు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అప్రమత్తతతో క్షయ వ్యాధి దూరం




**రెంటచింతల మేజర్ న్యూస్ :** అప్రమత్తతో క్షయ వ్యాధిని దూరం చేయవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎన్ కృష్ణారెడ్డి అన్నారు.ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన రెంటచింతలలో ప్రభుత్వాసుపత్రి నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దగ్గు,జ్వరం,ఆయాసం,బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే తప్పనిసరిగా వైద్యుని సంప్రదించాలన్నారు. క్షయ వ్యాధి లక్షణాలున్న వారు వెంటనే ఆసుపత్రులకు వచ్చి పరీక్షలు చేయించుకుని మందులు వాడి, పోషకాహారం పై శ్రద్ధ వహించాలని సూచించారు. 2025 నాటికి ప్రపంచంలోనే క్షయ వ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించే విధంగా అందరం కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.క్షయ వ్యాధి నిర్మూలనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైద్యులు ప్రదీప్,పీహెచ్ సీ సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాలక్ష్మీ అమ్మవారి కళ్యాణం



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక అరండల్‌పేట విద్యాలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ 29వ వార్షిక బ్రహ్మోత్సవముల భాగంగా ఆదివారం విద్యాలక్ష్మీ నారాయణుల కళ్యాణం వైభవంగా జరిగింది. అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ, కుంకుమ పూజలు జరిగాయి. శ్రీచక్ర అభిషేకం, లలితా సహస్రనామ పారాయణం, వేదపండితల ఆధ్వర్యంలో విద్యాలక్ష్మీనారాయణుల ఉత్సవమూర్తులకు దంపతులచే కళ్యాణం నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు మర్రిపాటి ప్రసాద్ పర్యవేక్షించారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉన్నప్పుడే మానసిక ప్రశాంతత చేకూరుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం పెదకాకాని మండలం కొప్పురావూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తిరుణాలలో పాల్గొన్న ఆయనకు ఆలయ నిర్వహకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారి అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ పూజారులు అంబటి మురళీకృష్ణ కు వేద ఆశీర్వచనాన్ని అందజేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి గొల్ల జ్యోతి మండల వైయస్సార్ కాంగ్రెస్ కన్వీనర్ చాగంటి మురళీకృష్ణ మాజీ ఎంపీటీసీ కామినేని శ్రీనివాస్ వంశీ కుమార్ ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత కుటుంబం బలవన్మరణానికి సీఎం జగన్ రెడ్డిదే బాధ్యత



- ఆత్మహత్యలకు కారకులైన వారికి శిక్ష పడే వరకు పోరాడతాం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల స్థిరాస్తులను లాక్కునేందుకు జగన్ రెడ్డి కుట్ర
- జగన్ రెడ్డి పాలనలో ప్రజల మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణ లేదు
- ప్రజలు ఓటుతో జగన్ రెడ్డికి బుద్ధి చెప్పి వ్యవస్థలను కాపాడాలి
- బీసీల మాన, మాన, ప్రాణాలకు రక్షణ కావాలంటే చంద్రబాబును సి.ఎం చేసుకోవాలి
- నియోజకవర్గ బీసీ నేతలు

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** వైకాపా నాయకుల భూ దాహానికి ఓ చేనేత కుటుంబం బలైపోయిందని మంగళగిరి చేనేత నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మూకుమ్మడిగా చేనేత కుటుంబం ఆత్మహత్య చేసుకోవడంపై ఆదివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ చేనేత నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. పాల సుబ్బారావు భూమిని ఆన్‌లైన్‌లో మార్చిన వైసీపీ నాయకులు, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ చేనేత కుటుంబ బలవన్మరణానికి జగన్ రెడ్డిదే బాధ్యత అని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు రక్షణ లేదన్న విషయం చేనేత కుటుంబం బలవన్మరణంతో మరోసారి రుజువైందన్నారు. భూ హక్కు చట్టం పేరుతో ప్రజల స్థిరాస్తులను లాక్కునేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నారని చెప్పారు. జగన్ రెడ్డి చివరి మంత్రి వర్గంలో తీసుకువచ్చిన ఈ నల్లచట్టంతో జగన్ రెడ్డి, ఆయన ముఠా భూముల్ని ఇష్టారీతిన కొట్టేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. భూ కబ్జాదారులకు వరంగా ఈ చట్టం మారుతుందని తెలిపారు. కడప జిల్లా, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరంలో బీసీ చేనేత కుటుంబానికి చెందిన పాల సుబ్బారావుకు చెందిన మూడెకరాల భూమి వైసీపీ పార్టీకి చెందిన నాయకులు లాక్కోవడంతో మొత్తం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడ్డారని, ప్రజల ఆస్తులు ఏవిధంగా అన్యాక్రాంతం అవుతున్నాయో చెప్పడానికి ఇదొక క్లాసిక్ ఉదాహరణ అని వివరించారు. రూ.3 కోట్లకు పైగా విలువ చేసే భూమిని ఎమ్మార్వోను ప్రలోభ పెట్టి వైసీపీకి చెందిన కట్టా శ్రావణి పేరు మీదకు మార్చుకోవడంతో మనస్థాపానికి గురైన పాల సుబ్బారావు, ఆయన సతీమణి పద్మావతి, కుమార్తె వినయ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి వైసీపీ ఏ విధంగా బీసీల భూములు లాక్కుంటున్నారో రాష్ట్రంలోని బీసీలు అర్థం చేసుకోవాలన్నారు. పాల సుబ్బారావు మరణవాగ్మూలం చదువుతుంటే హృదయవిధారకంగా ఉందని వాపోయారు.

నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు మాట్లాడుతూ కొత్త మాధవరంలో వైసీపీ నాయకులు చేనేత కుటుంబాన్ని హింసించి చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బలవన్మరణానికి పాల్పడిన చేనేత కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకున్న జగన్ రెడ్డి ప్రజల స్థిరాస్తులపై పడ్డారని మండి పడ్డారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టార్గెట్ చేసి మరీ బీసీలను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఆస్తులు దిగమింగి వారిని బలితీసుకోవడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. జగన్ రెడ్డి మరలా అధికారంలోకి వస్తే రానున్న రోజుల్లో ఎవరి ఆస్తి ఎవరి చేతిల్లో ఉంటుందో తెలియని పరిస్థితి అని అన్నారు. జగన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించకపోతే ప్రజల ఆస్తులు ఉండవన్నారు. మరో 50 రోజుల్లో రాష్ట్రానికి జగన్ శని పోతుందన్నారు. మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు మాట్లాడుతూ వైసీపీ నేతల భూ కబ్జాలకు నిండు కుటుంబం బలైందని వాపోయారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీల్లో ఉన్న 153 కులాల వారు సుఖ సంతోషాలతో లేరన్నారు. వైసీపీ గుండాలు, రౌడీలను బీసీల పైకి వదులుస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో చేనేతలకు రక్షణ లేదన్నారు. ఈ అంశంతో జగన్ సినిమా అయిపోయిందని, మరల అధికారంలోకి వచ్చే అవకాశం లేదని తెలిపారు. సీఎం సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో అన్ని విధాలుగా ఇబ్బందులకు గురైన బీసీల బాగు కోసమే టీడీపీ–జనసేన పార్టీలు బీసీ డిక్లరేషన్ తీసుకొచ్చిందని తెలిపారు. బీసీలకు ప్రజల మాన, ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కావాలంటే చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగ్గారావు రాము మాట్లాడుతూ మూడు ఎకరాల భూమి కోసం వైసీపీ నాయకులు ముగ్గురిని బలి తీసుకున్నారని మండిపడ్డారు. చేనేత కుటుంబం బలవన్మరణానికి సీఎం జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేతలు అంతా ఆలోచించాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేనేతలపై అనేక దాడులు జరిగాయన్నారు. ముగ్గురు ఆత్మహత్యలకు కారకులైన వారికి శిక్ష పడే వరకు టీడీపీ తరుపున పోరాడతామన్నారు. వచ్చే ఎన్నికలలో బీసీలు అంతా ఏకమై జగన్‌ను ఇంటికి పంపించాలని కోరారు.

## విద్యాభివృద్ధితోనే ఉన్నత స్థానాలు



**గుంటూరు, మేజర్ న్యూస్:** దళితులు ఆదివాసీలు విద్య ఉద్యోగ సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తేనే సమాజం లో ఉన్నతమైన స్థాయిలో ఉంటారని రాష్ట్ర హార్టీ కల్చర్ అడిషనల్ డైరెక్టర్ కే బాలాజీ నాయక్ అన్నారు. డాక్టర్ రంజన్ బాబు అండ్ డాక్టర్ స్వర్ణలత దేవి ఫౌండేషన్ 5 వార్షికోత్సవ సందర్భంగా గుంటూరు సంతోష్ నగర్ కార్ల్ అర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఉమెన్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్స్ సభకు ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. సామాజిక సేవయే పరమావధిగా పనిచేస్తున్న డాక్టర్ రంజన్ బాబు డాక్టర్ స్వర్ణలతా ఫౌండేషన్ సమాజంలో ఆయా రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళా మూర్తులకు అవార్డులు ప్రధానోత్సవం చేయడం ద్వారా వారిలో మరింత స్ఫూర్తి నింపినట్లు అయిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ ట్రెజరర్ ఎం సత్య వాణి అధ్యక్షత వహించారు. రంగాలలో విశేష కృషి చేసిన మహిళా మణులు డాక్టర్ సంధ్య కోల్, డాక్టర్ శ్యామసుల్తానా, డాక్టర్ వై మేరీ భారత్జ్యోతి, కార్ల్ డిప్యూటీ డైరెక్టర్ టి. అమర్నాథ్, రేడియో డిప్యూటీ డైరెక్టర్ ఆర్. అనిత, బాలబాట డీడీలు శ్రీనివాసరావు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## జన్మభూమి నగర్‌లో విజ్ఞాన్ విద్యార్థులు అవగాహన




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు పెదపలకలూరు విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు జన్మభూమి నగర్ లో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ఆదివారంతో ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ పాతూరి రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. కాలనీ వాసులకు ఓటు హక్కు, యూపీఐ చెల్లింపులు, విద్యుత్తు ఆదా, సౌర విద్యుత్ తదితర అంశాలపై అవగాహన కల్పించినట్ల చెప్పారు. అలాగే స్వరాంధ్ర నగర్ పాఠశాల విద్యార్థులకు చదువు వల్ల కలిగే ఉపయోగాలు, మంచి స్పర్శ, చెడు స్పర్శ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారిని భవాని, పాఠశాల హెచ్ఎం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ రాధిక తెలిపారు.

## తెనాలి కళా రంగానికి వన్నె తీసుకువస్తా



**తెనాలి,మేజర్ న్యూస్:** జర్నలిస్టుల కోరిక మేరకు తెనాలిలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తానని, అదేవిధంగా కళలకు కాణాచి అయిన కళారంగాన్ని ప్రోత్సహించి అభివృద్ధిలోకి తీసుకు వస్తానని,వైసిపి గుంటూరు పార్లమెంటు అభ్యర్థి కిలారు వెంకట రోశయ్య అన్నారు. ఆదివారం తెనాలిలోని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ స్వగృహంలో జరిగిన జర్నలిస్టుల ఇష్టాగోష్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోశయ్య మాట్లాడుతూ రాజధాని కి 1500 ఎకరాలు సరిపోతాయని, 55 వేల ఎకరాల అవసరం లేదని, కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికే, అమరావతిని ఎంచుకున్నారని, అన్నారు.తమ నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం, కర్నూలు విజయవాడ విశాఖపట్నం 3 రాజధానుల నిర్ణయం భవిష్యత్తులో ప్రాంతాలవారీగా వివాదాలు రాకుండా, తీసుకున్న నిర్ణయం అన్నారు. స్థానికులకే అవకాశం ఇస్తే అభివృద్ధి శరవేగంగా ముందుకు నడుస్తుందని, స్థానికేతర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మధ్య దళారులు పాత్ర లేకుండా లబ్దిదారులకు నేరుగా సంక్షేమాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అంతేకాకుండా ప్రతి గడపకు సంక్షేమం అందిదన్నారు. సమావేశం లో ఫెడరేషన్ నాయకులు తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు పుట్ల పున్నయ్య, కార్యదర్శి ఎస్ఎస్ జహీర్, ఉపాధ్యక్షులు అమృత సాంబశివరావు,వేమూరు నియోజకవర్గ ఫెడరేషన్ అధ్యక్షులు మేకల సుబ్బారావు, బాపట్ల నియోజకవర్గ ఫెడరేషన్ అధ్యక్షులు గుమ్మడి ప్రకాష్ రావు, ప్రధాన కార్యదర్శి డి.నాగరాజు, నాయకులు ఎం ,శ్రీకాంత్, అత్తోట సంజయ్,ఉన్నం భూషణం,డి.కోటేశ్వరరావు,యు.కోటేశ్వరరావు,అంబటి శ్యాంసాగర్,కరేటి సాంబశివరావు, వి.వి.ఆర్. నాయుడు,సిహెచ్ చంద్రశేఖర్,పట్టెం శ్రీనివాసరావు, దాసరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## వైభవంగా ముగిసిన బ్రహ్మోత్సవములు



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవములు ఆదివారం వైభవంగా ముగిశాయి. మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, నిత్యహోమం, అవబృథోత్సవం, సామూహిక, విష్ణు, లలితా సహస్రనామ హనుమాన్ చాలీసా పారాయణములు నిర్వహించారు. విశ్వగురు పీఠాధిపతి విశ్వ యోగి విశ్వంజీ మహరాజ్ స్వహస్తాలతో హోమపూర్ణాహుతిని నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమం లో గుంటూరు పార్లమెంటు టి.డి.పి. అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. వేల సంఖ్యలో భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన బ్రహ్మోత్సవముల సభకు ఆలయ కమిటీ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య అధ్యక్షత వహించారు. శ్రీ శివశిష్టాశ్రమము ఉత్తరాధికారి శ్రీ విశ్వంభరానం దగిరి స్వామి, శేషాచలాశ్రమం పీఠాధిపతి శ్రీ నిర్వాకల్యానందస్వామి భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం చేశారు.

సభలో పూర్వ శాసనసభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు, యన్.యస్.యల్. చైర్మన్ మండవ వెంకట్రామయ్య దంపతులు, సాహితీ వేత్తలు యాబలూరి లోకనాథశర్మ, నిష్ఠల సుబ్రహ్మణ్యశాస్త్రి, నారాయణం ప్రసాదాచార్యులు, నోరి నారాయణ మూర్తి, భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సూర్యదేవర వెంకటేశ్వర రావు, లంకా విజయబాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, కోశాధికారి లంకా సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, పుట్టగుంట ప్రభాకరరావు తదితరులు పాల్గొని బ్రహ్మోత్సవముల విశిష్టతను తెలిపారు.



## శ్రీ లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణోత్సవం

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక పాతగుంటూరు సుద్దపల్లి డొంక శ్రీ లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వాముల 26వ కళ్యాణ బ్రహ్మోత్సవములలో భాగంగా ఆదివారం లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణం వైభవంగా జరిగింది. గణపతి పూజ, పుణ్యాహవచనం, తులసీపూజ, గోపూజ, సువాసినీ పూజ, పంచముఖ ఆంజనేయస్వామికి మన్యసూక్త పారాయణ, అభిషేకం, లక్ష నాగవల్లి దళార్చన, రాఘవేంద్ర స్వామికి పంచసూక్త తులసీ దళార్చన, లక్ష్మీతిరుతమ్మ గోపయ్య స్వాముల మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి. పసుపు కుంకుమ, గంధం, గాజులతో ఉయ్యలబండ్లపై ఊరేగింపు, సామూహిక లలితా పారాయణం, కుంకుమార్చనలు జరిగాయి. వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఉత్సవమూ ర్తులకు దంపతుల సామూహిక కళ్యాణం నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు తలారి రాము, పొదిలి మహేష్, కుర్రా పున్నారావు, దానబోయిన కోటేశ్వరరావు, బిచ్చాల కృష్ణ, చిన్నబోయిన వెంకటేశ్వరరావు (గోపాలకృష్ణ), రుద్ర వాసు, కడియాల శ్రీనివాసరావు, రాచకొండ బుజ్జి తదితరులు పర్యవేక్షించారు.

# వ్యవస్థలను కాపాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి




**అవనిగడ్డ మేజర్ న్యూస్:** ప్రజల ప్రాణ, మాన ఆస్తులకు రక్షణ కావాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని మాజీ జడ్.పి.టి.సి తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆద్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ పేరుతో జగన్‌మోహన్‌రెడ్డి చట్టం చేస్తున్న మూకుమ్మడి హత్యలు, ప్రజల మాన, ప్రాణ ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులను దోచుకున్న ప్రభుత్వం ప్రజల స్థిర ఆస్థులను లాక్కుంటూ మూకుమ్మడి హత్యలను ప్రేరేపిస్తూ ఎన్నో కుటుంబాలను సిద్రం చేస్తున్నారన్నారు. ప్రజలు ఓడుతూ జగన్‌రెడ్డికి బుద్ది చెప్పి వ్యవస్థలను కాపాడుకుని ప్రజాస్వామ్యాలను రక్షించుకోవాలన్నారు. బిసిల మాన, ప్రాణాలకు రక్షణ కావాలంటే చంద్రబాబును సిఎంగా చేసుకోవాలని భూహక్కు చట్టం పేరుతో ప్రజల స్థిర ఆస్తులను లాక్కునేందుకు జగన్‌రెడ్డి కుట్ర కొనసాగుతుందని కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలోని కొత్తమాదవరంలో బిసి చేనేత కుటుంబానికి చెందిన పాల సుబ్బారావు 3 ఎకరాల భూమిని వైసిపి పార్టీకి చెందిన నాయకులు ఆక్రమించుకోవడంతో మొత్తం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. ప్రజల ఆస్తులు అన్యక్రాంతం ఏ విధంగా అవుతున్నాయో చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అన్నారు. కొత్తగా వస్తున్న తిరుపతి- కడవ ఎక్సె ప్రెస్ హైవే పక్కనే సుబ్బారావు భూమి ఉండటంతో దాని విలువ కోట్లు పలకడంతో వైసిపికి చెందిన కట్టా శ్రావణి కుటుంబం కన్నేసి ఎంఆర్‌ఓని ప్రలోభపెట్టి ఆ భూమి మొత్తాన్ని కట్టా శ్రావణి పేరు మీద మార్చుకున్నారు. అధికారం అడ్డం పెట్టుకుని భూములు లాక్కోవడంతో మనస్థాపానికి గురైన సుబ్బారావు రైల్వే ట్రాక్‌పై ఆత్మహత్య చేసుకోగా, ఆయన సతీమణి పద్మావతి, కుమార్తె వినయ ఇంటిలోనే ఆత్మహత్య చేసుకున్నారన్నారు. సర్వే నెం 2187/2 పేరుతో 3 ఎకరాల 10 సెంట్ల పోలానికి ఖాతా నెంబర్ 302,712 పిఎం కిసాన్ డబ్బులు కూడా పడుతున్నాయని, ఇటీవల పొలం అమ్ముకోవాలని తహశీల్దార్ కార్యాలయానికి వెళ్ళగా కట్టా శ్రావణి పేరుతో రికార్డులు ఉన్నాయని చెప్పడంతో ఏ సంవత్సరం రికార్డులు మార్చింది వివరణ ఇవ్వలేకపోయారని ఇది జగన్‌రెడ్డి చట్టం చేసిన హత్యలు కావా అని భూ హక్కు చట్టం పేరుతో జగన్‌రెడ్డి తీసుకువచ్చిన చట్టం చాలా ప్రమాధకరమైందన్నారు. ప్రజల స్థిర ఆస్తులపై జగన్‌రెడ్డి ప్రజలు పడ్డారని, కోర్టుల అధికారాలు లాగేసి, అధికారులకు హక్కుల నిర్ణాయాధికారం కట్టబెట్టడం జగన్‌రెడ్డి పెత్తందారి తనానికి నిదర్శం అన్నారు. భూమి వివాదంలో ఉన్నా లేకున్నా రాజకీయ వత్తిడిలకు తలొగ్గి అధికారులు, ఇతరుల పేరున టైటిల్ రిజిస్టర్‌లో ఎక్కిస్తున్నారని జగన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించకపోతే ప్రజల ఆస్తులు ఉండవన్నారు. నేడు కడపలో జరిగిన మూకుమ్మడి ఆత్మహత్యల వల్లే కుటుంబాలు సిద్రం అయిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కర్రా సుధాకర్, భావిరెడ్డి వెంకటేశ్వరరావు, ఘంటశాల రాజామోహన్‌రావు, రేపల్లె కృష్ణారావు, కొండవీటి పాండురంగారావు, యలవర్తి చిన్న, తండు గంగాధర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రైతు బజార్లో టీడీపీ - జనసేన - బీజేపీ ప్రచారం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం 45వ డివిజన్ రైతు బజార్లో ప్రచారంలో టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర, జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ, టీడీపీ - జనసేన - బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు గీతామందిరంలో లక్ష్మీ జయంతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** లక్ష్మీనారాయణ స్వామి వారి ఆవరణలో గల గీతామందిరంలో లక్ష్మీజయంతి మహోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సోమవారం గీతామందిరంలో పాల్గున శుద్ధ పౌర్ణమి (హోళిక పౌర్ణమి) ఉత్తర పాల్గున నక్షత్రంను పురస్కరించుకుని లక్ష్మీ జయంతి హోమాలు నిర్వహిస్తున్నట్లు మందిర కమిటీ చైర్మన్ యర్రంశెట్టి శ్రీహరిబాబు, భోగాది రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు రాజ్యలక్ష్మీ అమ్మవారికి పంచామృతాలతో విశేష అభిషేకాలు, 10 గంటలకు సప్తగుండములతో సప్తజిహ్వాల ద్వారా శ్రీలక్ష్మీ నరసింహా సుదర్శన మహాయాగం, 12 గంటలకు పూర్ణాహుతి తదుపరి కర్తలకు మహాదాశీర్వచనం, తదియారాధన జరుగుతుందన్నారు. కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగదర్శనంతో పాటు యాగప్రదక్షణలు చేసి శ్రీలక్ష్మీ అమ్మవారి దివ్య కృపకు పాత్రులు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు అర్చక స్వామి దివి నరసింహామూర్తి సెల్ నెంబర్ 9247438804ను సంప్రదించాలన్నారు.



## ఘనంగా మట్టలాదివారపు ఊరేగింపు

**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** మండలంలో మట్టలాదివారపు ఊరేగింపు, ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు యెరూషలేము దేవాలయంలోనికి ప్రవేశం ను గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు జరుపుకునే ఈ వేడుకల ఊరేగింపు ప్రతి గ్రామంలో క్రైస్తవ భక్తులు పూలతో అలంకరించిన ఈత మట్ట లను చేతపట్టుకొని దావీదు కుమారునికి జయం, ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడును గాక అంటు పాటలు పాడుతూ ఉత్సాహంగా ఊరేగింపు నిర్వహించారు. మండల కేంద్రంలో సిఎస్ఐ క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో మట్టలాదివారపు ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రెవ జి విశ్వనాథ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## ముక్తి హలీం సాబ్ మూడవ వర్ధంతి సందర్భంగా అన్న వితరణ



**నందిగామ, మార్చి 24, మేజర్ న్యూస్:** పట్టణంలోని జామియా (పెద్ద) మసీదులో భారతదేశ ప్రముఖ మత గురువు హాజీ ముక్తి హలీం సాబ్ మూడవ వర్ధంతి సందర్భంగా భారీ అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ సమయంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆయన యొక్క ఖ్యాతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మసీదు ముత్తవలి మహమ్మద్ ఖాజా మొహిద్దిన్, మత గురువు సాదిక్, ముస్లిం పెద్దలు షేక్ అక్బర్, సిటిఓ బాబు, అబ్దుల్ రహిమాన్, అబ్దుల్ గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసంటాలమ్మ తల్లి అమ్మవారి గ్రామసంచారం ప్రారంభం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి గ్రామదేవత, చల్లనితల్లి శ్రీ సంపటాలమ్మ తల్లి అమ్మవారి గ్రామ సంచారం ఆదివారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమైంది. ఆలయ పూజారి చల్లపల్లి కోటేశ్వరరావు దంపతులు, అమ్మవారి పుట్టింటి వారు అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారిని బయటకు తీసుకువచ్చారు. చల్లపల్లి నరేష్ అమ్మవారి ఘటం బిందెను శిరస్సున ఉంచుకోగా, డప్పు వాయిద్యాలు, భక్తుల కోలాహలం నడుమ గ్రామ సంచారం ప్రారంభమైంది. అమ్మవారు తొలుత పుట్టింటి వారైన పత్తిపాటి వారి ఇంటికి వెళ్లి పసుపు.. కుంకుమలు స్వీకరించిన తర్వాత తిరిగి ఆలయానికి వచ్చి అక్కడి నుంచీ గ్రామంలో సంచరించారు. చల్లపల్లి మునసబ్ గొర్రెపాటి పిచ్చేశ్వరరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తొలుత ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఆలయ కమిటీ పెద్దలు లంక కొండలు, విన్నకోట శంకర్లు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

## ఘనంగా శ్రీవేణుగోపాల స్వామి కళ్యాణం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి ఎస్టేట్ దేవాలయం యార్లగడ్డలోని శ్రీరుక్మిణీ సత్యభామా సమేత శ్రీవేణుగోపాల స్వామి వారి ఆలయంలో స్వామి.. అమ్మవార్ల వార్షిక కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ సహాయ కమీషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఆధ్వర్యంలో కళ్యాణోత్సవ ఏర్పాట్లు చేయగా, అర్చకుల వేదమంత్రాల నడుమ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. కళ్యాణోత్సవం జరిపిన ఉత్సవ మూర్తులకు సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు.

## రహదారి పక్కల దుమ్ము తొలగింపు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పంచాయితీ ఆద్వర్యంలో ప్రధాన రహదారికి ఇరువైపులా పేరుకు పోయిన దుమ్మును తొలగించే కార్యక్రమం చేపట్టారు. పంచాయితీ అధికారుల సమక్షంలో ఆదివారం ఉదయం వంతెన సెంటర్ నుండి ఈస్ట్‌కోస్ట్ వరకు గల ప్రధాన రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన దుమ్మును తొలగించేందుకు బ్లేడు ట్రాక్టర్‌ను ఏర్పాటు చేశారు. ఈ ట్రాక్టర్ ద్వారా దుమ్మును తొలగించి పెద్ద పెద్ద గుట్టలను ఏర్పాటు చేసి తొలగించే కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది ఉన్నారు. ఈ దుమ్ము వలన రహదారిపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. కొంత మంది వ్యాపారస్తులు శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు దృష్టికి తీసుకువెళ్ళడంతో దుమ్మును వెంటనే తొలగించాలని పంచాయితీ అధికారులను ఆదేశించడంతో పనులు చకచక నిర్వహిస్తున్నారు. దీంతో రానున్న వేసవిలో వాహనదారులు ప్రయాణం సుఖమయం కానుంది.

## అవును! మనం క్షయ వ్యాధిని అంతం చేయవచ్చు




**గన్నవరం, మార్చి 24, మేజర్ న్యూస్ :** ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా అవును! మనం క్షయ వ్యాధిని అంతం చేయవచ్చు అనే నినాదంతో మండల కేంద్రమైన గన్నవరం టీ. బి యూనిట్ పరిధిలోని సి ఎచ్ సి, ముస్తాబాద ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వరల్డ్ టీబీ డే దినోత్సవ కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములు సి ఎచ్ సి గన్నవరం వైద్యాధికారులు క్షయ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగహన పెంపోందిచుకోవాలని సూచించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణములు ఉంటే దగ్గరలో ఉన్న ఆరోగ్యకేంద్రములో కఫం (కళ్ళే )పరీక్ష చేయించుకోవాలని సూచించినారు. 6 నెలల పాటు సక్రమంగా మందులు వాడినాట్లయితే ఈ క్షయ వ్యాధిని నిరోధించవచ్చని తెలిపారు. పెద్ద వాళ్లలో షుగర్ వ్యాధి వాళ్ళు బి సి జి వాక్సిన్ చేయించుకొనుట ద్వారా, ఈ క్షయ వ్యాధి బారిన పడకుండా వుండువచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమములో హెల్త్ సూపర్ వైసర్ వి. సాంబశివరావు, హెల్త్ టి.బి సూపర్ వైసర్ ఎ డి రఘు నాథ్, ఎస్ టి ఎల్ ఎస్ సురేష్, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అరుణ్‌కు గ్రామీణ వైద్యుల సత్కారం





నందిగామ, మార్చి 24, మేజర్ న్యూస్ : పెత్తందారులకు సామాన్యులకు మధ్య యుద్ధం జరుగుతుంది, ప్రజలంతా జగనన్న పాలనకు సంపూర్ణ మద్దతు ఇచ్చి.. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసేందుకు సహకరించాలని కోరుతున్నాం అని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. పట్టణంలో నిర్వహించిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సమావేశంలో ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపి, నియోజకవర్గ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం(ఆర్.ఎం.పీ డాక్టర్లు) ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నందిగామలో మా 5 ఏళ్ళ పాలనకు గత తెలుగుదేశం పార్టీ పాలనకు వ్యత్యాసాన్ని గమనించాలి..నందిగామ అభివృద్ధికి ఎవరు కృషి చేశారోమీరే ఆలోచించాలి మా పనితీరు నచ్చితేనే మద్దతు ఇవ్వమని కోరుతున్నాం అన్నారు.గ్రామాల నుంచి మండల కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా ఇంటి ముందుకే ప్రభుత్వ సేవలు అందేలా.. పాలను గడప ముందుకే తెచ్చిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం, జగనన్న చేసిన మంచిని తమవంతుగా మీరు కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరుతున్నాం అన్నారు.ఆర్.ఎం.పి. డాక్టర్ల అసోసియేషన్‌కు రానున్న రోజుల్లో మరింత మంచి చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.. నందిగామలో వారి సంక్షేమానికి అవసరమైన ప్రతిదీ నిర్వహిం చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాం అన్నారు. అనంతరం సీనియర్ ఆర్ఎంపీ డాక్టర్లను సత్కరించి మెమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు అండగా నేనుంటా...

## మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



పెదకాకాని మేజర్ న్యూస్: ప్రతి ముస్లిం కుటుంబానికి వారి ఇంట పెద్ద కొడుకుల తాను అండగా ఉంటానని పొన్నూరు మాజీ శాసనసభ్యులు సంఘం డైరీ చైర్మన్ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు ఆదివారం మండల కేంద్ర మైన పెదకాకానిలోని పాతూరు గ్రామంలో ముస్లిం సోదరులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను నరేంద్ర కుమార్ దృష్టికి తీసుకువచ్చారు ముఖ్యంగా ముస్లిం సోదరాలకు వివాహం కొరకు ప్రత్యేకంగా స్థలం చూపించి ఒక్క షాదీఖానా ఏర్పాటు చేయాలని ముస్లిం మైనార్టీలకు దుల్హన్ పథకం ఇమామ్లు, మోజాంలకు జీతభత్యాలు మసీదుల రిపేర్లకు నిధులు రంజాన్ తోఫా, అబ్దుల్ కలాం విదేశీ విద్య, మైనార్టీ కార్పొరేషన్ లోన్ల ఇవ్వాలని కాలనీలో గత ప్రభుత్వం లో ఇచ్చిన పింఛన్లు ఈ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత కొంతమందికి కొన్ని కారణాలు వల్లన తీసివేసింది తీసివేసిన పింఛన్లు మరల ఇప్పించాలని కాలనీలోవున్న నిరుపేదలకు అర్హత కల్గినవారికి ఇల్లు స్థలాలు ఇప్పించాలి అని సొంత స్థలాలు ఉండి ఇల్లు కట్టుకోవడానికి సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని కాలనీలో సైడ్ డ్రైన్స్ నిర్మాణం చేపట్టి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు సమస్యలపై సానుకూలంగా స్పందించిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అధికారంలోకి రాగానే సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఆ ఏరియా ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వకర్త వడ్రణం మార్కొండేయులు బాబు మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ అజీజ్ షేక్ సోదాల బాబు షేక్ ఇస్మాయిల్ షేక్ నన్నే సయ్యద్ దావూద్ సయ్యద్ జిలాని షేక్ అహ్మద్ సయ్యద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ, అంకితభావంతో మెలగాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఫార్మసీ వృత్తి పట్ల విద్యార్థులు నిజాయితీగా, అంకిత భావంతో మెలగాలని లైలా గ్రూప్ కంపెనీల సీఎండీ గోకరాజు గంగరాజు సూచించారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మసీ, అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ), విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో " రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఫార్మాస్యూటికల్ అండ్ అప్లైడ్ సైన్సెస్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్" అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగిన ఫార్మా విజన్ 2కే24 అనే మొట్టమొదటి రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్‌ను ఆదివారం ఘనంగా ముగించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లైలా గ్రూప్ కంపెనీల సీఎండీ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి తగినంత జ్ఞానం, నైపుణ్యాలను పొంది భారతీయ జనాభాకు ప్రయోజనం చేకూర్చేలా చూడాలని విద్యార్థులకు సూచించారు. జీవితంలో విజయం సాధించడానికి కృషి, క్రమశిక్షణ, పని పట్ల ఉండాల్సిన నిబద్ధత గురించి నొక్కి చెప్పారు. కాన్ఫరెన్స్‌లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన మౌఖిక, పోస్టర్ ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, ఇంటరాక్టివ్ టెక్నాలజీ ప్రదర్శనలు, ఆవిష్కరణ ప్రదర్శనల కోసం వివిధ ఫార్మసీ సంస్థల నుండి 600 మందికి పైగా విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు మొదటి బహుమతి రూ.8000, రెండవ రూ.6000, మూడవ రూ.4000 నగదు బహుమతులను అందజేసారు.

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, కేంద్ర కార్యవర్గ సభ్యుడు చిరిగె శివ కుమార్, రామినేని ఫౌండేషన్ చైర్మన్ ధర్మప్రచారక్ రామినేని, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ పి మురళీధరన్, బాపట్ల ఫార్మసీ కళాశాల డాక్టర్ గోపాలకృష్ణ మూర్తి, బెంగళూరులోని ప్రభుత్వ ఫార్మసీ కళాశాలకు చెందిన రామచంద్ర శెట్టి, ఎస్ఆర్‌సీ ల్యాబొరేటరీస్ ఎండీ వై రామచంద్రారెడ్డి, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### చోరీలను అరికట్టడంలో..

## పోలీసుల నిఘా వైఫల్యమే కారణం



పొన్నూరు మేజర్ న్యూస్ : పట్టణంలో జరుగుతున్న చోరీలు, శాంతి భద్రతల సమస్యలు పోలీసుల మెగా వైఫల్యం వల్లే జరుగుతున్నాయని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కు మార్ ఆరోపించారు. ప్రజలకు రక్షణగా ఉండవలసిన పోలీస్ యంత్రాంగం వైఫల్యం చెందటం, విధులు సక్రమంగా నిర్వహించకపోవడం వలనే ప్రజల సొమ్ము చోరుల పాలవుతుందని ఆయన అన్నారు. పట్టణ ప్రధాన కూడలికి సమీపంలో ఉన్న విద్యానగర్‌లో బొందలపాటి మదనమోహన్ గృహంలో చోరీ జరిగిన సంఘటన గురించి తెలుసుకొని ఆదివారం మదనమోహన్ గృహానికి వెళ్లి చోరీ జరిగిన తీరు, పోయిన సొత్తు గురించి ఆరా తీసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం కళ్ళు తెరిచి చోరీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అహ్మద్ ఖాన్, నాయకులు మాదాల వెంకటేశ్వరరావు, టి.లక్ష్మీనారాయణ చౌదరి పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థుల గెలుపులో భాగస్వాములు కండి



తుళ్లూరు మేజర్ న్యూస్ : తెలుగుదేశం ఉమ్మడి జనసేన బిజెపి అభ్యర్థుల గెలుపులో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని దళిత జేఏసీ నేత పులిచిన్న పేర్కొన్నారు. ఆదివారం ఆయన నివాసంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు అభిమానులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేషజాలు వీడి రాష్ట్ర రాజధాని అమరవతి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. జనసేన తెలుగుదేశం బిజెపి ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు పార్లమెంటరీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ల గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తామని చెప్పారు. రాష్ట్రం పురోగతి సాధించాలంటే తెలుగుదేశం పార్టీ తోపాటు కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాల్సిన అవశ్యకత గురించి అభిమానులకు వివరించారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను అండగా ఉం టానని మనోధైర్యాన్ని కలగజేశారు. అనుక్షణం ఈ 50 రోజులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ఎంతో అవస రమని ఈ రాష్ట్ర అభివృద్ధిలో ఆయన అహర్నిశలు నిద్రాహారాలు మాని పనిచేస్తున్న విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు తాడికొండ నియోజకవర్గ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబటి సిల్క్స్‌ను ప్రారంభించిన విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానంద సరస్వతి స్వామి



విజయవాడ మేజర్ న్యూస్ : నగరంలో ఉప్పాడ, మైసూర్, కోయంబత్తూర్ నుండి అన్నీ రకాల వస్త్రాలు లభించే నూతన అంబటి సిల్క్స్ ను విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. మరిన్ని బ్రాంచులను అంబటి సిల్క్స్ ప్రారంభించాలని దీవించారు. నాణ్యమైన పట్టు వస్త్రాలకు మారుపేరుగా అంబటి సిల్క్స్ నిలవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. టిక్కిల్ రోడ్డులోని ఈ షోరూమ్ ప్రారంభ సందర్భంగా అంబటి సిల్క్స్ అధినేత రామకృష్ణ మాట్లాడుతూ.. అంబటి సిల్క్స్ విశాఖలో 2019లో ప్రారంభం అయ్యిందనీ, విజయవంతంగా విజయవాడలో ప్రారంభించామని చెప్పారు. విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామీజీ ఈ కార్యక్రమానికి రావడం, అంబటి సిల్క్స్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రెండు వేల రూపాయల నుంచి రెండు లక్షల వరకు విలువచేసే అన్ని రకాల వస్త్రాలు తమ వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ముత్తవరపు మురళీకృష్ణ, నగర ప్రముఖులు తిరుమలరావు, బ్రహ్మం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.